# ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నతులపై ఆచరణ విధి మరియు దానిని తిరస్కరించిన వాడు అవిశ్వాసమునకు పాల్పడినవాడు అవుతాడు



రచన:

షేఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్

(అల్లాహ్ ఆయనపై దయ చూపుగాక)

شركاء التنفيذ:

دار الإسلام | جمعية الربوة | رواد الترجمة | المحتوى الإسلامي

يتاح طباعة هذا الإصدار ونشره بأي وسيلة مع الالتزام بالإشارة إلى المصدر وعدم التغيير في النص.

Telephone: +966114454900
ceo@rabwah.sa
P.O.BOX: 29465
RIYADH: 11557
www.islamhouse.com

# **ప్రవక్త** సల్లల్లాహు అలైహి వసల్లం సున్నతులపై ఆచరణ విధి మరియు దానిని తిరస్కరించిన వాడు అవిశ్వాసమునకు పాల్పడినవాడు అవుతాడు

**రచన:**

**షేఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్**

(అల్లాహ్ ఆయనపై దయ చూపుగాక)

بسم الله الرَّحمن ارَّحيم

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

**అనంత కరుణాప్రదాత,**

**అపార కృపాశీలుడైన**

**అల్లాహ్ పేరుతో,**

# ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నతులపై ఆచరణ విధి మరియు దానిని తిరస్కరించిన వాడు అవిశ్వాసమునకు పాల్పడినవాడు అవుతాడు

## ముందుమాట

సమస్త స్తోత్రాలు, ప్రశంసలు సర్వలోకాల ప్రభువుకు మాత్రమే శోభిస్తాయి. దైవభీతిపరులకు మంచి ఫలితం లభిస్తుంది. మరియు సమస్త దాసుల కోసం హుజ్జతు మరియు సమస్త లోకాలకు కారుణ్యమూర్తి అయిన దైవప్రవక్త ముహమ్మదుపై అల్లాహ్ యొక్క శాంతి కారుణ్యాలు వర్షించుగాక! మరియు ఆయన కుటుంబీకులపై, సహచరులపై కూడా వర్షించుగాక! వీరు తమ ప్రభువు నుండి అవతరింపబడిన గ్రంధాన్ని మరియు దైవప్రవక్త (స) ద్వారా పొందిన సున్నతులను వారి తదనంతరం నిజాయితీగా, పరిపూర్ణంగా అంది పుచ్చుకున్నారు మరియు వాటి పదాలను అర్థాలతో సహా పరిరక్షించారు. రదియల్లాహు అన్హుమ్ వ అర్జాహుం మరియు ఆయన మనందరినీ వారి అనుచరులుగా చేసాడు.

**అమ్మాబాద్!**

నాటి, నేటి సమస్త ధార్మిక విద్వాంసుల ఏకగ్రీవం ప్రకారం ఆదేశాలను ఋజువు చేయడానికి, హరామ్ మరియు హలాల్ లను వివరించడానికి గల జాబితాలు, సిద్ధాంతాలలో ప్రధానమైన వాటిలో ఒకటి అల్లాహ్ యొక్క పవిత్ర గ్రంధం. ఇందులో ముందు నుండి గానీ, వెనుక నుండి గాని అసత్యం ప్రవేశించే అవకాశమే లేదు. తరువాత దైవప్రవక్త

## ప్రవక్త (స) సున్నతులపై ఆచరణ తప్పనిసరి విధి

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నతు విధానం. ఆయన సొంతంగా తన మనో అభిప్రాయాలను చెప్పేవారు కాదు. ఏది చెప్పినా, దైవవాణిని అనుసరించే చెప్పేవారు! ఇస్లామీయ విద్వాంసుల ఏకగ్రీవతతో ఇజ్మా జరిగినది, అయితే ఇవి కాకుండా మిగతా జాబితాలలో విద్వాంసులు అభిప్రాయాబేధాలు వెలిబుచ్చారు, అందులో ఖియాస్' ముఖ్యమైనది, అత్యధికుల అభిప్రాయం మేరకు అంగీకార షరతులు అందులో దొరికినట్లయితే, అది ఋజువుగా పరిగణించబడుతుంది! ఈ అసలైన మూలాలను ధృవీకరించడానికి సాక్ష్యాలు అనేకం, అసంఖ్యాకం; అవి చాలా ప్రసిద్ధి పొందినవి కనుక ప్రస్తావించవలసిన అవసరం, ఆవశ్యకత లేదు.

# [నియమాలను నిర్ధారించడానికి ఆమోదయోగ్యమైన అసలు మూలాలు]

## మొదటి మూలం: అల్లాహ్ తఆలా ప్రియమైన పుస్తకం

**మొదటి విషయానికొస్తే:** ఇది అల్లాహ్ తరఫు నుండి వచ్చిన గ్రంథం.

మొదటి ప్రధాన మూలం అల్లాహ్ గ్రంథం. అల్లాహ్ గ్రంథాన్ని అనుసరించడం, అల్లాహ్ గ్రంథాన్ని అంటిపెట్టుకుని ఉండటం మరియు అల్లాహ్ ఇచ్చిన పరిమితులకు కట్టుబడి ఉండటం తప్పనిసరి అని అల్లాహ్ తఆల గ్రంథంలోని వివిధ ఆయతులు రుజువు చేస్తున్నాయి.

**మహోన్నతుడు ఇలా సెలవిస్తున్నాడు:**

(ప్రజలారా!) మీ ప్రభువు తరఫు నుండి మీ కొరకు అవతరింప జేయబడిన దానిని (ఖుర్ఆన్ ను) అనుసరించండి. మరియు ఆయన (అల్లాహ్)ను కాదని ఇతర స్నేహితులను (సహాయకులను) అనుసరించకండి. మీరు ఎంతో తక్కువగా ఈ హితబోధను స్వీకరిస్తున్నారు!

**మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:**

మరియు ఇదే విధంగా శుభప్రదమైన ఈ గ్రంథాన్ని (ఖుర్ఆన్ ను) అవతరింపజేశాము. కావున దీనిని అనుసరించి, భయభక్తులు కలిగి ఉంటే, మీరు కరుణింపబడవచ్చు!

**మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:**

ఓ గ్రంథ ప్రజలారా! వాస్తవంగా మా ప్రవక్త (ముహమ్మద్) మీ వద్దకు వచ్చి వున్నాడు; మీరు కప్పి పుచ్చుతూ ఉన్న గ్రంథం (బైబిల్) లోని ఎన్నో విషయాలను అతను మీకు బహిర్గతం చేస్తున్నాడు; మరియు ఎన్నో

విషయాలను ఉపేక్షిస్తున్నాడు. వాస్తవంగా మీ కొరకు అల్లాహ్ తరఫు నుండి ఒక జ్యోతి మరియు ఒక స్పష్టమైన గ్రంధం (ఈ ఖుర్ఆన్) వచ్చి వున్నది.

దాని ద్వారా అల్లాహ్! తన ప్రీతిని పొందగోరే వారికి శాంతి పథాలను చూపుతాడు మరియు తన ఆజ్ఞతో వారిని అంధకారం నుండి వెలుగులోకి తెచ్చి వారికి ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

**మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:**

నిశ్చయంగా, తమ దగ్గరకు హితబోధ వచ్చినపుడు దానిని తిరస్కరించే వారే (నష్టపోయేవారు). మరియు నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) చాలా శక్తివంతమైన (గొప్ప) గ్రంధం;

అసత్యం దాని (ఖుర్ఆన్) ముందు నుండి గానీ లేదా దాని వెనుక నుండి గానీ దాని పైకి రాజాలదు. అది మహావివేకవంతుడు, సర్వస్తోత్రాలకు అర్హుడూ అయిన ఆయన (అల్లాహ్) తరఫు నుండి అవతరింప జేయబడింది.

**మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:**

ఈ ఖుర్ఆను ద్వారా నేను మిమ్మల్నీ, ఇది ఎవరెవరి వరకు చేరుతుందో వారందరినీ హెచ్చరించటానికి గాను ఈ ఖుర్ఆన్ నా వద్దకు వహీ ద్వారా పంపబడింది" అని (ఓ ప్రవక్తా!) వారికి తెలియపరచు.

**మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:**

ఈ ఖుర్ఆన్ సమస్త మానవుల కొరకు ఒక సందేశం. తద్వారా వారిని హెచ్చరించటానికి (అల్లాహ్ ఒక్కడే ఆరాధ్య దైవమని వారు గ్రహించటానికి, ఇంకా విజ్ఞులు గ్రహించగలగటానికి) ఇది పంపబడింది.

## ప్రవక్త (స) సున్నతులపై ఆచరణ తప్పనిసరి విధి

పేర్కొన్న ఆయతులు కాకుండా, ఈ విషయంపై అనేక ఇతర ఆయతులు ఉన్నాయి. మరియు ఈ విషయంలో అనేక ప్రామాణిక హదీసులు ఉన్నాయి, అందులో అల్లాహ్ గ్రంధాన్ని గట్టిగా పట్టుకుని దానిని అనుసరించమని ఆదేశించబడింది; ఎవరు అల్లాహ్ గ్రంధాన్ని గట్టిగా పట్టుకుంటారో వారు మార్గదర్శకత్వం పొందుతారని మరియు అల్లాహ్ గ్రంధాన్ని తిరస్కరించే వారు దారి తప్పి పోతారని స్పష్టం చేయబడింది.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వీడ్కోలు హజ్ ప్రసంగంలో (హజ్జతుల్ విదా) సమావేశమైన సహచరులను ఉద్దేశించి ఇలా అన్నారు: "నేను మీకు ఒక విషయాన్ని వదిలివేస్తున్నాను, మీరు దానిని గట్టిగా పట్టుకుంటే, మీరు ఎప్పటికీ తప్పుదారి పట్టలేరు." అది అల్లాహ్ గ్రంధం". ముస్లిం తన సహీహ్ లో ఉల్లేఖించారు.

సహీహ్ బుఖారీలో అబ్దుల్లాహ్ ఇబ్నె మస్ఊద్ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: "నేను మీ మధ్య రెండు విషయాలను వదిలి వెళ్తున్నాను, వాటిలో ఒకటి అల్లాహ్ గ్రంధం, అందులో మార్గదర్శకత్వం మరియు జ్యోతి ఉంది. అల్లాహ్ గ్రంధాన్ని గట్టిగా పట్టుకోండి మరియు దానిలో స్థిరంగా ఉండండి".

హదీసులో, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రజలను అల్లాహ్ గ్రంధం వైపుకు ప్రోత్సహించారు మరియు ఉత్సాహ పర్చారు, ఇలా సెలవిచ్చారు: "మరియు నా అహ్లె బైత్. నా కుటుంబం గురించి నేను మీకు అల్లాహ్ ను గుర్తు చేయాలనుకుంటున్నాను, నా కుటుంబం గురించి అల్లాహ్ ను మీకు గుర్తు చేయాలనుకుంటున్నాను.

**ఖుర్ఆను గ్రంధంలో ఒకచోట అల్లాహ్ ఇలా ప్రకటించాడు:**

"ఇది అల్లాహ్ యొక్క తాడు, దానిని గట్టిగా పట్టుకునేవాడు మార్గదర్శకత్వంలో ఉంటాడు మరియు దానిని వదిలిపెట్టేవాడు - దానిని గట్టిగా పట్టుకోనివాడు- ఖచ్చితంగా దారితప్పిపోతాడు".

ఈ భావంలో అనేక హదీసులు ఉన్నాయి. దైవగ్రంధంను దృఢంగా పట్టుకోవడం, గ్రంధం ప్రకారం తీర్పు ఇవ్వడం ఫర్జ్ అని సహచరులు, వారి తరువాత విద్యావంతులు మరియు విశ్వాసుల ఏకాభిప్రాయం ద్వారా ఇజ్మా స్థాపించబడింది. ఇది దానిపై సాక్ష్యాలను, ఆధారాలు సమర్పిస్తూ చర్చను పొడిగించాల్సిన అవసరాన్ని తొలగిస్తుంది.

**రెండవ ప్రధాన మూలం: ప్రవక్త ﷺ యొక్క సున్నత్.** [ప్రవక్త, సల్లల్లాహు అలైహివ సల్లం, ఆయన సహచరులు మరియు వారి తర్వాత పండితులు మరియు విశ్వాసుల నుండి ప్రామాణికమైన పద్ధతిలో దీనికి సంబంధించిన ఉల్లేఖనలు]

రెండవ మూలం: పండితుల మధ్య ఎలాంటి విభేదాలు లేనిది, షరీఅతు యొక్క మూడు ఆమోదయోగ్యమైన ప్రధాన మూలాలలో రెండవది. అది దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నుండి గ్రహించిన ప్రామాణిక హదీసులు. సహాబాలు మరియు వారి తర్వాత జ్ఞానులు మరియు విశ్వాసులు ఈ గొప్ప అసలు మూలాన్ని విశ్వసించారు; తద్వారా వారు దాన్ని ఇస్లామియ చట్టానికి సంబంధించిన రుజువుగా భావించారు మరియు దానిని ఉమ్మతుకు బోధించారు. వారు ఈ విషయంపై అనేక రచనలు చేశారు. ఉసులే ఫిఖ్హ్ (ఫిఖ్ సూత్రాలు) మరియు ఉసులే హదీస్ (హదీసు సూత్రాలు) పుస్తకాలలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. (అంటే దైవప్రవక్త హదీసు) దీనికి సంబంధించి ఆధారాలు అనేకం మరియు అసంఖ్యాకంగా ఉన్నాయి. ఉదాహరణకు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ గ్రంధంలో, అల్లాహ్ తఆలా దైవప్రవక్తకు విధేయత చూపమని, ఆయనను

అనుకరించమని ఈ ఉమ్మతుకు ఆదేశించబడింది, ఈ ఆజ్ఞ దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కాలం నుండి ఆ తర్వాత కాలపు ప్రజలందరికీ వర్తిస్తుంది. ఎందుకంటే, ఆయన ఒక నిర్దిష్ట కాలానికి లేదా నిర్దిష్ట సమూహానికి చెందిన ప్రవక్త కాదు, ఆయన సమస్త ప్రజలందరి వైపుకు పంపబడిన ప్రవక్త. అందుకే ప్రతి ఒక్కరూ అల్లాహ్ యొక్క ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ను ప్రళయదినం వరకు అనుసరించాలని మరియు విధేయత చూపాలని ఆదేశించబడింది. అంతేకాదు, ఆయన అల్లాహ్ తఆల గ్రంధాన్ని వివరించే వ్యాఖ్యాత, అల్లాహ్ గ్రంధానికి సంబంధించిన అస్పష్టమైన విషయాలను తన మాటలు, పనులు మరియు ఒప్పుకోలు ద్వారా వివరిస్తారు. కాగా ఒకవేళ దైవప్రవక్త హదీసులు లేదా సున్నతులే లేకుంటే, నమాజు రకాతుల సంఖ్య, నమాజు చేసే విధానం మరియు నమాజు విధులతో సహా వివిధ నియమాలను తెలుసుకోవడానికి మార్గమే ఉండేది కాదు. అదే విధంగా ఉపవాసం, హజ్ మరియు జకాత్ నిబంధనల వివరాలను తెలుసుకునే దారి ఉండేది కాదు. మంచిని ఆజ్ఞాపించడం, చెడును ఖండించడం వంటి విషయం కూడా ప్రజలకు తెలియకుండా పోయేది. వ్యవహారాలు, నిషేధాల ఆదేశ వివరాలు మరియు అల్లాహ్ తఆల అందులో విధించిన హద్దులు, పరిమితులు మరియు శిక్షాస్మృతుల మొదలైన వాటి వివరాలు ఏమిటో కూడా ప్రజలకు తెలిసేవికాదు.

**ఈ విషయంపై ఖుర్ఆన్ వెలుగులో కొన్ని ఆధారాలు ప్రస్తావించబడ్డాయి:**

**ఈ విషయంలో వచ్చిన వచనాలలో ఒకటి సూర ఆలే ఇమ్రాన్ యొక్క ఆయతు, ఇందులో అల్లాహ్ తఆలా ఇలా ఆదేశించాడు:**

"మరియు మీరు కరుణింపబడటానికి అల్లాహ్ కు మరియు సందేశహరునికి విధేయులై ఉండండి".

**మరియు సూర అన్నిసా లో ఇలా సెలవిచ్చాడు:**

ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ కు విధేయులై ఉండండి; మరియు ఆయన సందేశహరునికి విధేయులై ఉండండి మరియు మీలో అధికారం అప్పగించబడిన వారికి కూడా! మీ మధ్య ఏ విషయంలోనైనా అభిప్రాయ భేదం కలిగితే - మీరు అల్లాహ్ ను అంతిమదినాన్ని విశ్వసించే వారే అయితే - ఆ విషయాన్ని అల్లాహ్ కు మరియు ప్రవక్తకు నివేదించండి. ఇదే సరైన పద్ధతి మరియు ఫలితాన్ని బట్టి కూడా ఉత్తమమైనది.

**సూర అన్నిసాలో ఇంకో చోట ఇలా సెలవిచ్చాడు:**

ఎవడు ప్రవక్తకు విధేయత చూపుతాడో వాస్తవంగా అతడు అల్లాహ్ కు విధేయత చూపినట్లే. మరియు కాదని వెనుదిరిగి పోతే వారిని అదుపులో ఉంచటానికి (కావలివానిగా) మేము నిన్ను పంపలేదు.

సున్నతు సాక్ష్యంగా, ఆధారంగా గుర్తించబడకపోతే లేదా సున్నతు భద్ర పరచబడలేదని వాదిస్తే, వివాదాస్పద విషయాలలో ఆయనకి విధేయత చూపడం మరియు అల్లాహ్ మరియు దైవప్రవక్త సున్నతు వద్దకు మరలి రావడం ఎలా సాధ్యం? సున్నతు భద్ర పరచబడలేదని భావిస్తే, అల్లాహ్ తన దాసులను ఉనికిలో లేని వాటి వైపు నడిపిస్తున్నాడని అర్థం. ఇది పూర్తిగా చెల్లదు అంతేకాదు అల్లాహ్ పట్ల అవిశ్వాసంగా భావించ బడతుంది మరియు అల్లాహ్ పట్ల దూరాలోచనగా పరిగణించ బడుతుంది

**అల్లాహ్ తఆల సూరతు అన్నహ్లులో ఇలా పేర్కొన్నాడు:**

(పూర్వపు ప్రవక్తలను) మేము స్పష్టమైన నిదర్శనాలతో మరియు గ్రంథాలతో (జుబూర్ లతో) పంపాము. మరియు (ఓ ప్రవక్తా!) ఇప్పుడు ఈ జ్ఞాపికను (గ్రంథాన్ని) నీపై అవతరింపజేసింది, వారి వద్దకు

అవతరింపజేయబడిన దానిని వారికి నీవు స్పష్టంగా వివరించటానికి మరియు బహుశా వారు ఆలోచిస్తారేమోనని!

**ఇంకొక చోట ఇలా సెలవిచ్చాడు:**

మరియు మేము ఈ గ్రంధాన్ని (ఖుర్ఆన్ ను) నీపై అవతరింపజేసింది, వారు విభేదాలకు గురి అయిన విషయాన్ని వారికి నీవు స్పష్టం చేయటానికీ మరియు విశ్వసించే జనుల కొరకు మార్గదర్శకత్వం గానూ మరియు కారుణ్యం గానూ ఉంచటానికి!

అయితే సున్నతు ఉనికే లేనప్పుడు లేక అది ఋజువుగా, సాక్ష్యంగా పనికి రానప్పుడు అల్లాహ్ దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి పవిత్ర ఖుర్ఆనును వివరించడానికి బాధ్యతను ఎలా అప్పగించాడు?

**అదేవిధంగా, అల్లాహ్ తఆలా సూరా అస్-నూర్ లో ఇలా చెప్పాడు:**

వారితో అను: "అల్లాహ్ కు విధేయులై ఉండండి మరియు సందేశహరుణ్ణి అనుసరించండి. కాని ఒకవేళ మీరు మరలిపోతే, అతనిపై (ప్రవక్తపై) విధించబడినదాని బాధ్యత అతనిది; మరియు మీపై విధించబడినదాని బాధ్యత మీది. మీరు అతనిని (ప్రవక్తను) అనుసరిస్తే మార్గదర్శకత్వం పొందుతారు. మరియు సందేశహరుని బాధ్యత కేవలం స్పష్టంగా సందేశాన్ని అందజేయటం మాత్రమే".

**సూరతు అన్నూర్'లో ఇంకొక చోట ఇలా తెలియజేశాడు:**

మరియు మీరు కరుణించబడాలి అంటే నమాజ్ స్థాపించండి, విధిదానం (జకాత్) ఇవ్వండి మరియు సందేశహరునికి విధేయులై ఉండండి!

**సూరతు ఆరాఫ్ లో ఇలా చెప్పాడు:**

(ఓ ముహమ్మద్!) వారితో ఇలా అను: "మానవులారా! నిశ్చయంగా, నేను మీ అందరి వైపునకు (పంపబడిన) అల్లాహ్ యొక్క సందేశహరుడను. భూమ్యాకాశాల సామ్రాజ్యాధిపత్యం ఆయనదే. ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు; ఆయనే జీవన్మరణాలను ఇచ్చేవాడు. కావున అల్లాహ్ ను మరియు ఆయన సందేశహరుడు నిరక్షరాస్యుడైన ఈ ప్రవక్తను విశ్వసించండి. అతను అల్లాహ్ ను మరియు ఆయన సందేశాలను విశ్వసిస్తాడు. అతనినే అనుసరించండి, అప్పుడే మీరు మార్గదర్శకత్వం పొందుతారు!"

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కు విధేయత చూపడంలోనే మార్గదర్శకత్వం మరియు కారుణ్యం ఉందని పేర్కొన్న ఆయతులు స్పష్టంగా రుజువు చేస్తున్నాయి. కాబట్టి, ఆయన సున్నతును అనుసరించకుండా - అనుకరించకుండా మరియు దాని ప్రకారం పాటించ కుండా హిదాయత్ పొందడం ఎలా సాధ్యమవుతుంది? లేదా ప్రవక్త సున్నతుకు ప్రామాణికతలేదని లేదా సున్నతును విశ్వసించలేమని చెప్పి, మార్గదర్శకత్వం ఎలా పొందవచ్చు?

**అల్లాహ్ తఆలా సూర అన్-నూర్'లో ఇలా చెప్పాడు,**

ఎవరు ప్రవక్త ఆజ్ఞను ఎదిరిస్తున్నారో వారు, తమపై ఏదయినా ఘోర విపత్తు వచ్చిపడుతుందేమోనని లేదా తమను ఏదయినా బాధాకరమైన శిక్ష చుట్టు ముడుతుందేమోనని భయపడాలి.

**సూర హషర్ 'లో ఇలా చెప్పాడు:**

**దైవప్రవక్త మీకు ఇచ్చినదాన్ని సంతోషంగా పుచ్చుకోండి, ఆయన ఏ విషయం నుండైనా మిమ్మల్ని వారిస్తే దాన్ని వదిలి పెట్టండి**

## ప్రవక్త (స) సున్నతులపై ఆచరణ తప్పనిసరి విధి

అల్లాహ్ యొక్క ప్రవక్తకు విధేయత చూపడం మరియు ఆయన తెచ్చిన దానిని పాటించడం తప్పనిసరి అని రుజువు చేసే అనేక ఇతర ఆయతులు ఈ భావంలో ఉన్నాయి; ఇంతకు ముందు చెప్పినట్లుగా, అల్లాహ్ గ్రంధాన్ని అనుసరించడం మరియు అనుకరించడం, ఆయన గ్రంధాన్ని అంటిపెట్టుకుని ఉండటం, అల్లాహ్ గ్రంధంలోని ఆజ్ఞలు మరియు నిషేధాలను పాటించడం తప్పనిసరి. ఈ రెండు - ఖుర్ఆన్ మరియు సున్నతు - పరిపూర్ణకరమైన మరియు విడదీయరాని అసలైన మూలాలు. ఎవరైతే ఒక వ్యక్తి అందులోని ఒకదానిని తిరస్కరిస్తే, అతను మరొక దాన్ని కూడా తిరస్కరించాడని మరియు దాన్ని ధిక్కరించాడని భావించ బడుతుంది. ఈ రకమైన పనిని సమస్త ముస్లింలోకపు విద్వాంసులు, జ్ఞానుల ఏకాభిప్రాయం ప్రకారం అవిశ్వాసం, మార్గభ్రష్టత్వంగా మరియు ఇస్లాం సరిహద్దుల నుండి బహిష్కరింప బడినట్లుగా పరిగణించబడుతుంది.

**దైవప్రవక్త, సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క హదీసుల ద్వారా దీనికి రుజువులు:**

అల్లాహ్ యొక్క ప్రవక్తకు విధేయత చూపడం, ఆయన తెచ్చిన ధర్మాన్ని అనుసరించడం మరియు ఆయనకు అవిధేయత చూపడం హరాం అని అనేక ముతవాతిర్ హదీసులు వివరిస్తున్నాయి ఇది దైవప్రవక్త కాలంలోని వారికి మరియు వారి తదనంతరం ప్రళయం వరకు వచ్చేవారందరి కొరకు వర్తిస్తుంది. ఇదేవిధంగా సహీహ్ బుఖారి మరియు సహీహ్ ముస్లింలో అబూహురైరా కథనం ఇలా ఉంది: మహనీయ దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ప్రవచించారు:

నాకు విధేయత చూపినవాడు అల్లాహ్'కు విధేయత చూపాడు మరియు నా అవిధేయతకు పాల్పడిన వాడు అల్లాహ్'కు అవిధేయుడయ్యాడు'

సహీహ్ బుఖారీలో అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజిఅల్లాహు అన్హు ఉల్లేఖనం దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు :

'తిరస్కారులు మినహా పూర్తి ఉమ్మత్ స్వర్గం లో ప్రవేశిస్తుంది ' ప్రశ్నించబడింది 'ఎవరు తిరస్కారులు ఓ దైవ ప్రవక్త ? ప్రవక్త బదులిస్తూ' చెప్పారు 'నన్ను అవలంభించినవారు స్వర్గం లోకి ప్రవేశిస్తారు మరెవరైతే నన్ను ధిక్కరిస్తారో అతను తిరస్కార ధోరణి కి పాల్పడ్డాడు.

మరియు అహ్మద్, అబూదావూద్ మరియు అల్-హాకిమ్ ప్రామాణిక సనదు ద్వారా అల్-మిఖ్దామ్ బిన్ మఅదికరబ్ నుండి ఉల్లేఖించారు ఆయన దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఉల్లేఖించారు: దైవప్రవక్త ఇలా ప్రవచించారు:

"తస్మాత్! నిశ్చయంగా నాకు అల్ కితాబ్ (ఖుర్ఆన్)దాంతోపాటూ దానికి సమానమైనది మరొకటి (హదీసు)కూడా ఇవ్వబడిందని తెలుసుకోండి. జాగ్రత్త! అతిత్వరలో ఒక కడుపు నిండినవ్యక్తి తన పడక మీద సంతృప్తిగా కూర్చుని (గర్వంతో)ఇలా అంటాడు: ఈ ఖుర్ఆనును అంగీకరించడం మీపై విధిగా ఉంది; కావున ఇందులో మీకు హలాలు చేయబడినది హలాలుగా అంగీకరించండి మరియు అందులో మీరు హరాముగా పొందిన దానిని హరాముగా ప్రకటించండి.

మరియు ఒక ప్రామాణికమైన సనదుతో అబూదావూద్ మరియు ఇబ్నుమాజా రహిమహుముల్లాహ్: ఇబ్నె అబీ రాఫీ ద్వారా ఆయన తన తండ్రి ద్వారా ఆయన దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఉల్లేఖించారు: ప్రవక్త ఇలా బోధించారు:

తస్మాత్! నేను మీలో ఒకరిని తన పడక మీద ఆశీనుడై ఉన్న స్థితిలో ఈ విషయంగా చూడకూడదు అతని వద్దకి నా ఆదేశాల్లోని ఒక ఆదేశం

చేరుతుంది అందులో నేను ఏదేని ఒక ఆదేశం ఇచ్చి ఉంటాను లేక నిషేధించి ఉంటాను కానీ ఆ వ్యక్తి 'మాకు ఇది తెలియదు' అల్లాహ్ గ్రంధంలో పొందినట్లుగా మాత్రమే మేము దానిని అనుసరించాము' అంటాడు.

హసన్ ఇబ్నె జాబిర్ కథనం మిఖ్దామ్ ఇబ్నె మఅది కరబ్ రజియల్లాహు అన్హు ఇలా చెప్పడం విన్నాను, ఆయన ఇలా చెప్పారు:

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ రోజున కొన్ని విషయాలు నిషేధించారు పిదప సెలవిచ్చారు: అతి త్వరలో ఒక యుగం వస్తుంది అప్పుడు మీలోని కొందరు తమ పడకలపై కూర్చుని ఉంటారు నన్ను ధిక్కరిస్తారు వారి ఎదుట నా హదీసు ప్రస్తావించబడితే 'మాకు మీకు మధ్య అల్లాహ్ గ్రంధమే తీర్మానిస్తుంది', అందులో మాకు హలాలుగా లభించినవి హలాలుగా భావిస్తాము హరాముగా లభించినవి హరాముగా భావిస్తాము అని అంటాడు, తస్మాత్! ఏ విషయాన్ని దైవప్రవక్త హరాంగా పేర్కొన్నారో అదికూడా అల్లాహ్ నిషేధించిన ప్రకారంగా హరాం చేయబడింది'

అల్ హాకిం, తిరి , ఇబ్ను మాజా ప్రామాణిక సనదు ద్వారా ఉల్లేఖించారు

మహనీయ దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ద్వారా అనేక ముతవాతిర్ హదీసులు వచ్చాయి, అందులో ప్రవక్త తన సహచరులకు ఖుత్బాలో హితబోధ చేస్తూ 'మీలోని హాజరై విన్నవారు హాజరుకాని వినని వారికి తెలియజేయండి'బోధించారు పిదప కొన్నిసార్లు పొందినవాడు విన్నవాడి కంటే అధికంగా గుర్తు పెట్టుకుంటాడు' అని తెలిపారు.

ఆ హదీసులలో బుఖారి మరియు ముస్లింకు చెందిన ఈ హదీసు కూడా ఉంది, దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం అంతిమ హజ్జ్ యాత్రలో అరఫా రోజున నహర్ రోజున ప్రజలను ఉద్దేశిస్తూ ఇలా ప్రవచించారు:

మీలోని హాజరువ్యక్తి లేనివాడికి తెలియజేయండి ఎందుకంటే కొన్నిసార్లు విన్నవాడి కంటే అధికంగా వినిపించబడినవాడు విషయాలను గుర్తు పెట్టుకుంటాడు.

ఒకవేళ దైవప్రవక్త యొక్క సున్నతు దానిని వినేవాడు, బోధించేవాడి సాక్ష్యం ప్రమాణం కాకపోతే, అలాగే ప్రళయం వరకు మిగిలి ఉండేది కాకపోతే దైవప్రవక్త వారికి దానిని ప్రచారం చేయమని ఆదేశించేవారు కాదు. దీని ద్వారా తెలిసినదేమిటంటే సున్నతు అనేది సాక్ష్యంగా పరిగణించ బడుతుంది అది స్వయంగా దైవప్రవక్త నుండి విన్నదైనా మరియు ప్రామాణిక మార్గాలతో సనదులతో చెరినదైన కావచ్చు.

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహచరులు ఖౌలి మరియు ఫేలీ సున్నతులను పరిరక్షించారు మరియు వాటిని తన తర్వాతి తరాలైన తాబిఈనులకు ప్రసారం చేశారు, ఆపై తాబీఈనులు వాటిని తమ తర్వాతి తరానికి ప్రచారం చేశారు. ఈ విధంగా విశ్వసనీయ ధార్మిక విద్వాంసులు తరం తర్వాత తరానికి శతాబ్దం తర్వాత శతాబ్దానికి ప్రచారం చేశారు. ఈ విశ్వసనీయ పండితులు తమ పుస్తకాలలో వీటిని సమీకరించారు, ప్రామాణికమైన వాటిని బాలహీనమైనవాటి నుంచి స్పష్టపర్చారు మరియు వీటిని గుర్తించడానికి తమ మధ్య నిర్ధారితమైనటువంటి నియమ నిబంధనలు, జాబితాలు క్రోడీకరించారు తద్వారా బలహీన సున్నతులలో నుండి ప్రామాణికమైన సున్నతులను గుర్తించవచ్చు విద్వాంసులు సహీహైన్ (బుఖారి ముస్లిం) వంటి హదీసుల పుస్తకాలను చలామణిలోకి తెచ్చారు మరియు వారు దీనిని సంపూర్ణంగా కంఠస్థం

చేసుకుని సంరక్షించారు అల్లాహ్ తఆల తన ఖుర్ఆన్ గ్రంధంను దుర్వినియోగుల వ్యర్థాల నుండి, నాస్తికుల నాస్తికత్వం నుండి మరియు వక్రీకుల వక్రీకరణ నుండి సంరక్షించాడు, అల్లాహ్ యొక్క ఆయతు దీనిని సాక్ష్య పరుస్తుంది.

నిశ్చయంగా, మేమే ఈ జ్ఞాపిక (ఖుర్ఆన్) ను అవతరింప జేశాము మరియు నిశ్చయంగా మేమే దీనిని కాపాడేవారము.

నిశ్చయంగా దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం యొక్క సున్నతులు అవతరించబడిన దైవవాణి కావడంలో ఎలాంటి సందేహం లేదు అల్లాహ్ ఏ విధంగా తన గ్రంధాన్ని సంరక్షించాడో దీనిని కూడా అలాగే కాపాడాడు, ఆయన దీనికోసం విశ్లేషకులగు పండితుల సమూహాన్ని ఏర్పరచాడు, వారు మిథ్యవాదుల అబద్ధాలను, అజ్ఞానుల వక్రవివరణను ఖండించారు ఇందులో అజ్ఞానులు, అసత్యవాదులు మరియు నాస్తికులు జోడించిన ప్రతీ నకిలీ విషయం నుండి కాపాడారు. ఎందుకంటే అల్లాహ్ హదీసులను సున్నతును ఖుర్ఆను గ్రంధాన్ని వ్యాఖ్యానించడానికి మరియు అందులోని సంక్షిప్త ఆదేశాలను విషయాలను వివరించేదిగా చేశాడు. అంతేకాదు ఖర్ఆను ప్రస్తావించని కొన్ని ఆదేశాలు సున్నతు ద్వారా తెలియపర్చడం జరిగింది ఉదాహారణకు రజాఅతు ఆదేశాలు వారసత్వ ఆస్తికి చెందిన కొన్ని విషయాలు మరియు భార్యతో పాటు అత్తను, చిన్నమ్మను ఒకేసారి వివాహబంధంలో పెట్టుకోవడం యొక్క నిషేధం, వంటి ఆదేశాల వివరణ ప్రామాణిక సున్నతులో వివరించబడ్డాయి కానీ ఖుర్ఆను గ్రంధంలో వాటి గురించి ప్రస్తావించబడలేదు.

ఇక్కడ మరికొన్ని రుజువులు ఆధారాలు వివరించబడుతున్నాయి ఇవి సహాబాలు తాబయీలు మరియు తబేతాబాయీలచే పేర్కొబడ్డాయి.

సున్నతు గొప్పతనం దానిపై ఆచరణ తప్పనిసరి'అనే విషయంగా సహాబాలు, తాబయీలు తర్వాత వచ్చిన విద్వాంసులు తెలియజేసిన కొన్ని ఆధారాలు:

బుఖారి, ముస్లింలో అబూహురైరా రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ఇలా తెలియజేశారు:

దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం మరణించినప్పుడు అరబ్బులోని అనేకమంది ఇస్లాం నుండి వెనుతిరిగారు అప్పుడు అబూబకర్ రజియల్లాహు అన్హు చెప్పారు:

**'అల్లాహ్ సాక్షిగా నేను నమాజు మరియు జకాతు మధ్య తేడా చూపేవారితో యుద్ధం జిహాదు చేస్తాను'**

అప్పుడు ఉమర్ రదియల్లాహు అన్హు అన్నారు:

**మీరు వారితో యుద్ధం ఎలా చేస్తారు చూడబోతే దైవప్రవక్త ఇలా** ప్రవచించారు: ప్రజలు అల్లాహ్ తప్ప నిజానికి వాస్తవ ఆరాధ్య దైవం ఎవరూ లేరని పలికే వరకు వారితో యుద్ధం చేయమని నాకు ఆజ్ఞ ఇవ్వబడింది, మరియు వారు దానిని పలికిన తర్వాత, వారు తమరక్తాన్ని మరియు సంపదను నా నుండి రక్షించుకున్నారు, అది ఈ కలిమా యొక్క హక్కు వలన మాత్రమే!

అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు చెప్పారు

**ఏమిటీ, జకాతు ఈ కలిమా హక్కుల్లోనిది కాదా? ఇందులో లేదా? అల్లాహ్ సాక్షిగా ఒకవేళ వారు దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లంకు ఒక గొర్రెపిల్లను జకాతు రూపంలో చెల్లించి ఇప్పుడు దాన్ని చెల్లించడానికి నిరాకరిస్తే అలాంటి పక్షంలో కూడా ఖచ్చితంగా నేను వారితో జిహాదు చేస్తాను'**

ఉమర్ రదిజియల్లాహు అన్హు చెప్పారు: తర్వాత నాకు అర్ధమైంది అల్లాహ్ అబూబకర్ హృదయాన్ని జిహాదు కొరకు తెరిచాడు మరియు నాకు ఆయన సత్యంపై ఉన్నారని కూడా అర్ధమైంది. ఆపై సహాబాలందరు అబూబకర్'ను అనుసరించారు, పిమ్మట జకాతు నిరాకరించిన వారితో జిహాదు చేశారు ఆపై వారందరూ ఇస్లాం వైపుకు మరలారు ఇక అధర్మత పై నిలబడిపోయినవారు ప్రాణాలు కోల్పోయారు, ఈ ఘటన సున్నతు గొప్పతనం దానిపై ఆచరణ యొక్క అనివార్యతకు స్పష్టమైన నిదర్శనం.

ఒకసారి ఒక అమ్మమ్మ అబూబకర్ రదియల్లాహు అన్హు వద్దకు వచ్చి తన వారసత్వ హక్కును గురించి అడిగినది, అప్పుడు ఆయన అన్నారు: నీ గురించి అల్లాహ్ గ్రంధంలో ఎటువంటి ఆదేశం లేదు మరియు దైవప్రవక్త నీ గురించి నిర్ధారించిన ఏ విషయం నాకు తెలియదు నేను సహచరులను అడిగి తెలుసుకుంటాను పిమ్మట ఆయన సహాబాలను అడిగారు అక్కడ ఉన్న సహచరులు సాక్ష్యం ఇస్తూ 'దైవప్రవక్త అమ్మమ్మ కు ఆరవ వంతు ఆస్తిలో పంచారు. కావున ఈవిడకు కూడా అదే వర్తిస్తుంది. (అని అన్నారు)

ఉమర రదియల్లాహు అన్హు ప్రజల మధ్య వ్యవహారాలు ఖుర్ఆను వెలుగులో పరిష్కరించండి ఒకవేళ దాని సంభందిత ఆదేశాలు ఖుర్ఆన్లో దొరకనట్లయితే దైవప్రవక్త యొక్క సున్నతు వెలుగులో ఆదేశాలు తీర్మానించండి' అని ప్రకటించారు. ఒకసారి ఒక మహిళకు చెందిన ఇమ్లాసుల్ మర్అ అనే సమస్యలో ఏం తీర్పుఇవ్వాలో తెలియలేదు, ఆ సమస్య ఏమనగా మహిళపై దుర్ఘటన వల్ల ఆమె కడుపు లోని బిడ్డ పుట్టడానికి ముందే చనిపోతుంది, అప్పుడు ఆయన సహచరులను దీని గురించి సంప్రదించి చర్చించారు అక్కడ ముహమ్మద్ బిన్ ముస్లమ మరియు ముగీర బిన్ షుఅబాలు సాక్ష్యం ఇస్తూ చెప్పారు; దైవప్రవక్త

సల్లల్లాహు అలైహివ సల్లం ఒక బానిసకు లేదా బానిసరాలికి జరిమానా రూపంలో చెల్లించమని తీర్పుచేశారు అప్పుడు ఉమర్ రదియల్లాహు అన్హు కూడా దాని ప్రకారమే ఆ మహిళకు తీర్పు చెప్పారు.

ఉస్మాన్ రదియల్లాహు అన్హు ఒక మహిళ భర్త చనిపోయినప్పుడు ఆమె తన ఇద్దతు ఎక్కడ గడపాలి అనే సమస్యకు అడిగినది దానికి ఆయనకు సమాధానం తెలియలేదు అప్పుడు ఆయన అబూ సయీద్ సోదరి ఫురైహా బింతు మాలిక్ బిన్ సినాన్ తెలిపారు: దైవప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం ఆమెకు తన భర్త మరణం తర్వాత ఆమెను భర్త ఇంటిలోనే ఆగి ఉండి ఇద్దతు గడపమని ఇద్దతు సమయం ముగిసే వరకు గడపమని ఆదేశించారు అప్పుడు ఉస్మాన్ కూడా ఇదే తీర్పుని తీర్మానించారు

అలాగే ఉస్మాన్ రదియల్లాహు అన్హు గారు సున్నతు ప్రకారంగా వలీద్ బిన్ ఉఖ్బా పై మద్యపాన శిక్షను అమలు చేశారు హజ్రత్ అలీ రదియల్లాహు అన్హు కు హజ్రత్ ఉస్మాన్ రదియల్లాహు హజ్జ్'తమత్తు నుండి నిరోదించారని తెలిసినప్పుడు ఎవరో ఒకవ్యక్తి చెప్పిన మాటను అనుసరిస్తూ దైవప్రవక్త యొక్క ఆదేశాన్ని నేను విస్మరించలేను వదలను! అని చెప్పారు కొంతమంది అబూ బకర్ ఉమర్ రదియల్లాహు అన్హుమా కథనం ఆధారంగా చేసిన ఇఫ్రాద హజ్జ్ కు బదులుగా కేవలం ఇఫ్రాద్ హజ్జ్ యొక్క నియ్యతు చేసుకోవాలి తమత్తు హజ్జ్ సంబంధించి ఇబ్ను అబ్బాసుతో విరోధించారు అప్పుడు ఆయన అన్నారు: ఆకాశం నుండి మీ పై రాళ్ళు పడతాయేమోనని అనుకుంటున్నాను నేను చెప్తున్నాను: అల్లాహ్ మరియు దైవప్రవక్త తెలిపారు అని మరియు మీరంటున్నారు అబూబకర్ మరియు ఉమర్ చెప్పారని' అబూబకర్ మరియు ఉమర్ రదియల్లాహు అన్హుమా మాట ఆధారంగా సున్నతుకు విరుద్ధంగా అవలంబించినట్లయితే వారిపై దైవికశిక్షలు, ఆపదలు విరుచుకుపడే

సంభావన ఉన్నప్పుడు ఈ ఇద్దరి కంటే అధమ స్థాయిలో ఉన్నవాడి మాటను లేద తన అభిప్రాయం వివేకం ఆధారంగా చేసే వాడి పరిస్థితి ఏమిటి? మీరు ఒకసారి ఆలోచించండి. కొంతమంది అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రదియల్లాహు అన్హుతో కొన్ని సున్నతుల విషయంలో భేదాభిప్రాయాలు వ్యక్త పరిచినప్పుడు ఆయన చెప్పారు: మాకు ఉమర్ రదియల్లాహు అన్హు అనుసరించమని ఆదేశించబడిందా లేక సున్నతును ఆచరించమని ఆదేశించబడిందా?

ఇమ్రాన్ బిన్ హుస్సైన్ ఒకసారి ప్రజలకు సున్నతు గురించి తెలుపుతున్నప్పుడు ఒక వ్యక్తి ఆయనతో అల్లాహ్ గ్రంధం గురించి చెప్పమన్నాడు దానికి ఆయన ఆగ్రహించారు ఇలా చెప్పారు: సున్నతు అల్లాహ్ గ్రంధం యొక్క వ్యాఖ్యానం అని తెలుసుకో ఒకవేళ సున్నతు లేకపోతే జుహ్ర్ నాలుగు రకాతులు మగ్రిబ్ మూడు రకాతులు ఫజ్ర్ రెండు రకాతులు చదువాలని మనకు తెలిసి ఉండేది కాదు, అలాగే జకాతు గురించి వివరాలు గానీ సున్నతులో వచ్చిన ఇతర ఆదేశాలు ఆజ్ఞల వివరాలు గాని తెలుసుకుని ఉండేవారము కాదు.

సున్నతు గొప్పతనం దాని ప్రకారం అమలు చేయడం అనివార్యమని చెప్పడానికి మరియు దాన్ని ఉల్లంఘించడం పై హెచ్చరికకు సంబంధించి సహాబాల నుండి అనేక ఆసారులు పేర్కోబడ్డాయి అందులో ఒకటి అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రదియల్లాహు అన్హు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఈ హదీసు వివరించినప్పుడు 'అల్లాహ్ దాసీలను మస్జిదు నుండి నిరోధించకండి' అతని కుమారుల్లో ఒకడు ఇలా అన్నాడు:అల్లాహ్ సాక్షిగా మేము వారిని ఖచ్చితంగా ఆపుతాము ఇది విని అబ్దుల్లాహ్ అతనిపై ఆగ్రహించారు అత్యంత కఠోరపదాలతో దూషిస్తూ అన్నారు 'నేను అల్లాహ్ మరియు దైవప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం

చెప్పారని అంటున్నాను దానికి నువ్వువారిని ఖచ్చితంగా ఆపుతామని అంటున్నావు' ఒకసారి సహాబీ అబ్దుల్లాహ్ బిన్ ముగఫ్ఫల్ అల్ముజ్'నీ తన బంధువు ఒకతనిపై రాయి విసరగా చూసినప్పుడు అతన్ని ఇలా చేయవద్దని వారించారు. మరియు అతనితో ఇలా చెప్పారు నిశ్చయంగా దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కంకరాలు విసరడాన్ని నిషేధించారు పిదప ఇలా చెప్పారు: దీని ద్వారా వేటాడటం జరుగదు, శత్రువులను లోతుగా గాయపరచడం జరుగదు దానికి బదులుగా ఇది దంతాలు రాలకొడుతుంది కళ్ళు పగలకొడుతుంది ఆ తర్వాత అతన్ని మళ్ళీ కంకర విసరడం చూసి అతనితో ఇలా అన్నారు: నేను నీతో ఎన్నటికీ మాట్లాడను నేను నీకు ఇంతకు ముందు దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం దీనిని నిషేదించారు అని చెప్పాను అయినప్పటికీ నువ్వు మళ్ళీ అదే పని చేస్తున్నావు'?

బైహఖీ ప్రముఖ తాబయీ అయ్యూబ్ అసిక్తియాని నుండి ఉల్లేఖిస్తూ చెప్పారు: ఆయన అన్నారు:

నీవు ఒక వ్యక్తికి సున్నతు గురించి చెప్పినప్పుడు అతను దానికి బదులుగా దీన్నివదిలేయండి మనం ఖుర్ ఆను గురించి మాట్లాడుదాం అన్నట్లయితే అతను మార్గభ్రష్టుడని మీరు గుర్తించండి అర్ధం చేసుకోండి'

ఇమాం ఔజాయీ రహిమహుల్లాహ్ పేర్కన్నారు: సున్నతు ఖుర్ఆను'ను వ్యాఖ్యానిస్తుంది, దాని సాధారణ విషయాలను ప్రత్యేకపరుస్తుంది, గ్రంధం ప్రస్తావించని కొన్ని విషయాలను ఆదేశాలను వివరిస్తుంది ఉదాహరణకు అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

మరియు (ఓ ప్రవక్తా!) ఇప్పుడు ఈ జ్ఞాపికను (గ్రంధాన్ని) నీపై అవతరింపజేసింది, వారి వద్దకు అవతరింపజేయబడిన దానిని వారికి

నీవు స్పష్టంగా వివరించటానికి మరియు బహుశా వారు ఆలోచిస్తారేమోనని!

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనం ఇంతకు ముందు ప్రస్తావించబడింది:

తస్మాత్! నిశ్చయంగా నాకు ఖుర్ఆనుతో పాటు దానిని పోలిన మరొక విషయం ఇవ్వబడింది

ఇమాం బైహఖీ అమీర్ అల్ షాఅబీ నుండి ఉల్లేఖించారు ఆయన కొంతమందితో ఇలా అన్నారు: మీరు ఎప్పుడైతే ఆసార్'ను విడిచి పెడతారో ఆ సమయంలో నాశనం అవుతారు. అంటే ప్రామాణికమైన హదీసులని దాని అర్థం వారి అభిప్రాయం 'సహీ హదీసు అని! బైహఖీ ఔజాయీ రహిమహుమల్లాహ్ ఉల్లేఖించారు' వారు తమ కొంతమంది మిత్రులతో చెప్పారు: మీ వద్దకు దైవప్రవక్త నుండి హదీసు చేరినట్లయితే ఇతరుల గురించి మాట్లాడకుండా జాగ్రత్త పడండి ఎందుకంటే దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం అల్లాహ్ యొక్క సందేశ హరుడు!

బైహఖీగారు ప్రముఖఇమాం సుఫ్యాన్ బిన్ సయీద్ అల్ సౌరీతో ఉల్లేఖించారు ఆయన ఇలా తెలిపారు: సిసలైన పరిపూర్ణజ్ఞానం హదీసు జ్ఞానమే'

**ఇమాం మాలిక్ అనేవారు:** మాలోని ప్రతీ ఒక్కరి మాట తిరస్కరించవచ్చు, కానీ ఈ సమాధిలోని వ్యక్తి మాట తప్ప'అని దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధికవైపుకు సంజ్ఞ చేశారు.

**అబూహనీఫా రహిమహుల్లాహ్ ఇలా అన్నారు:**

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఏదైన ఒక హదీసు నచ్చినట్లయితే దాన్నినా తలపై పెట్టుకుంటాను'కళ్ళకు అద్దుకుంటాను

**ఇమామ్ షాఫయీ రహిమహుల్లాహ్ ఇలా పేర్కొన్నారు:**

ఒక ప్రామాణికమైన దైవప్రవక్త యొక్క హదీసు నాకు బోధించినప్పుడు నేను దాన్ని తీసుకోనట్లయితే నాకు పిచ్చిపట్టింది' అనడానికి మీరు సాక్షిగా ఉండండి'

**ఇమామ్ రహిమహుల్లాహ్ ఇలా కూడా చెప్పారు:**

మీకు నేను ఏదైనా విషయం చెప్పినప్పుడు దానికి వ్యతిరేఖంగా అల్లాహ్ మరియు దైవప్రవక్త హదీసు దొరికినప్పుడు నా మాటను గోడపై విసిరికొట్టండి'

**ఇమాం అహ్మద్ బిన్ హంబల్ తన సహచరుల ఎదుట ఇలా తెలిపారు;**

నన్ను అనుకరించవద్దు మరియు మాలిక్ లేదా షాఫయీని అనుకరించవద్దు అయితే మేము ఎక్కడ నుండి తీసుకున్నామో అక్కడి నుంచి తీసుకోండి.

**ఆయన రహిమహుల్లాహ్ ఇలా కూడా పేర్కొన్నారు:**

నాకు కొంతమంది పై ఆశ్చర్యం కలుగుతుంది వారు అల్లాహ్ మరియు ప్రవక్త తరుపు నుండి వచ్చిన హదీసు యొక్క సనదు ప్రామాణికత తెలిసినప్పటికీ సుఫ్యాన్ వద్దకి వెళతారు, చూడబోతే అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

వినండి! ఎవరు ప్రవక్త ఆజ్ఞను ఎదిరిస్తున్నారో వారు, తమపై ఏదయినా ఘోర విపత్తు వచ్చిపడుతుందేమోనని లేదా తమను ఏదయినా బాధాకరమైన శిక్ష చుట్టు ముడుతుందేమోనని భయపడాలి.

ఆయన ఇలా అడిగారు: ఫిత్నా' అంటే ఏమిటో నీకు తెలుసా?

ఫిత్నా అంటే షిర్క్ అని అర్థం మనిషి దైవప్రవక్త మాటను విరోధించినప్పుడు అతని హృదయం పై ఒక వంకరతత్వ వికారత ఏర్పడి అతను సర్వనాశనం అయిపోతాడు.

బైహఖీగారు ఒక గొప్ప తాబయీ ముజాహిద్ బిన్ జబర్ ద్వారా ఉలేఖించారు అల్లాహ్ వాక్కు అగు

(ఓ విశ్వాసులారా! అల్లాహ్కు విధేయత చూపండి. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)కు విధేయత చూపండి. మరియు మీలోని అధికారులకు కూడా.) ఆపైన ఏ విషయంలోనైనా మీ మధ్య వివాదం తలెత్తితే దాన్ని అల్లాహ్ మరియు ప్రవక్త వైపుకు మరల్చండి.

అల్లాహ్ వైపుకు అంటే అల్లాహ్ గ్రంథం వైపుకు మరలడం మరియు దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం వైపుకు అంటే సున్నతు వైపుకు మరలడం అని అర్థం.

**బైహఖీ ఇమాం జహరీ ద్వారా ఉల్లేఖించారు:** ఆయన చెప్పారు

'మన పూర్వీకులు ధార్మిక విద్వాంసులు ఇదే అనేవారు 'సున్నతును దృఢంగా పట్టుకోవడంలోనే మనిషి విమోచన సాఫల్యం ఉంది'

**మువఫ్ఫఖుద్దీన్ బిన్ ఖుదామా:** తన పుస్తకం 'రౌజతు అన్నాజిర్ ఫీ బయాని ఉసూలుల్ అహ్కామ్'లో ఉల్లేఖిస్తూ చెప్పారు

ప్రవక్త సున్నతు ఆధారాలకు, ఋజువులకు ద్వితీయ మూలం దైవప్రవక్త (స) ప్రవచనాలు ఆయన సత్యవంతుడని దృవీకరించడానికి సాక్ష్యం తర్కంగా ఉన్నాయి కాగా అల్లాహ్ ఆయనను అనుసరించాలని ఆదేశించాడు మరియు ఆయనను ఉల్లంఘించకూడదని హెచ్చరించాడు

అంశం సమాప్తం

హాఫిజ్ ఇబ్నుకసీర్ రహిమహుల్లాహ్ ఈ ఆయతును వ్యాఖ్యానిస్తూ తన తఫ్సీరులో సెలవిచ్చారు:

వినండి! ఎవరు ప్రవక్త ఆజ్ఞను ఎదిరిస్తున్నారో వారు, తమపై ఏదయినా ఘోర విపత్తు వచ్చిపడుతుందేమోనని లేదా తమను ఏదయినా బాధాకరమైన శిక్ష చుట్టు ముడుతుందేమోనని భయపడాలి.

అల్లాహ్ సందేశహరుడి ఆదేశాలను ఉల్లంఘించడం అంటే ఆయన ఆదేశం,మార్గం, విధానం,అడుగు జాడలు,ఆయన సున్నతు ఆయన షరీఅతు మొదలైనవి,కనుక మాటలను కార్యాలను ఆయన యొక్క మాటలతో కార్యాలతో సరితూకబడతాయి,ఒకవేల అవిసరితూగితే స్వీకరించబడతాయి,విరుద్ధంగా ఉంటే చెప్పినవారిపై,చేసినవారి ముఖాలపై విసిరివేయబడతాయి,అది ఎవరైనా సరే !

బుఖారీ ముస్లింలో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా రూఢీ చేయబడినది ,ఆయన ప్రవచించారు :

‘ఎవరైతే మా ఆదేశాలలో లేని నూతన పోకడలను ఆచరిస్తాడో అవి ఆమోదయోగ్యంకావు తిరస్కరించబడుతాయి.

అనగా బాహ్యంగా అంతర్గతంగా అల్లాహ్ షరీఅతును ఉల్లంఘించిన వాడు ‘ఏదైనా ఒక ఫిత్నా’కు గురవుతాడని భయం కలిగి ఉండాలి తగు జాగ్రత్తగా ఉండాలి :

'ఫిత్నా'వారిని కబలిస్తుంది

అనగా వారి హృదయాలకు కుఫ్ర్ నిఫాఖ్,లేక బిద్అతు యొక్క రోగం సంక్రమిస్తుంది.

లేదా వారికి బాధాకరమైన శిక్ష వస్తుంది

'అనగా ఈ ప్రపంచంలో వారు హత్యచేయబడవచ్చు లేదా శిక్షించబడవచ్చు లేక జైలు శిక్షకు గురికావచ్చు.

ఇమామ్ అహ్మద్ కథనం అబ్దుర్రజ్జాక్ ద్వారా ఆయన ముఅమర్ తో అతను హమ్మామ్ బిన్ మునబ్బిహ్'తో ఉల్లేఖించారు' ఆయన ఇలా చెప్పారు:

అబూ హురైరా మాకు చెప్పారు:ఆయన చెప్పారు

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:-

నాదీ మీదీ ఉదాహరణ నిప్పురగిలించిన ఒకవ్యక్తిలాంటిది, ఆ అగ్ని తన చుట్టూ కాంతిని ప్రసారం చేస్తుంది అందులో కీటకాలు పడిపోతున్నాయి ఆ వ్యక్తి వాటిని ఆపుతున్నాడు కానీ అవి అతని నుంచి తప్పించుకుని అందులో పడిపోయాయి'దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సెలవిచ్చారు: నాదీ మరియు మీది ఉదాహరణ దీని వంటిదే! నేను మిమ్మల్ని అగ్నిలో వెళ్ళకుండా ఆపడానికి ప్రయత్నిస్తున్నాను కానీ మీరు నా మాట వినకుండా అందులో పడిపోతున్నారు'

ఇద్దరూ దీనిని అబ్దుర్రజ్జాక్' హదీసు నుండి తీసుకున్నారు

ఇమాం సుయూతీ' మిఫ్తాహుల్ జన్నతి ఫిల్ ఇహతిజాజి బిస్సున్నతి' పేరుగల తన పుస్తకంలో వ్రాసారు :

తెలుసుకోండి! ఒకవేళ ప్రవక్త యొక్క ఏదేని హదీసు అది మాట గానీ పని గానీ మరియు అది హదీసు యొక్క ప్రామాణిక జాబితాల అనుసారంగా ఉన్నట్లయితే అప్పటికీ కూడా ఎవరైనా దీనిని ఆధారం తర్కం కావడంలో నిరాకరిస్తే అతను కాఫిరు అవుతాడు' ఇస్లాం నుండి వైదొలగుతాడు'అతని గతి యూదులక, క్రైస్తవుల, సత్యతిరస్కారుల యొక్క సముదాయంలో మరియు అల్లాహ్ కోరిన వారితో పాటు ఉంటాడు'

అంశం సమాప్తం

సున్నతును గౌరవించడం దాని ప్రకారం అమలు చేయడం అనివార్యమని మరియు దానిని ఉల్లంఘించడం పట్ల భయభేతులు కలిగి ఉండటం పట్ల సహాబాలు,తాబయీలు, మరియు వారి తర్వాత వారి విద్వాంసులతో చాలా ఆసారులు కథనాలు వర్ణించబడ్డాయి'

మరియు ప్రస్తావిత ఖుర్ఆను ఆయతులు, హదీసులు మరియు కథనాలు ఒక సత్యాన్వేషికి సరిపోతాయని,తృప్తిపరుస్తాయని నేను ఆశిస్తున్నాను.

మేము అల్లాహ్'ను వేడుకుంటున్నాము! ఆయన మాకు మరియు సమస్త ముస్లిం సమాజానికి అల్లాహ్ ప్రీతిప్రసన్నతలు పనులు చేయు శక్తిని ప్రసాదించుగాక, ఆయన క్రోధానికి గురిచేసే పనుల నుండి రక్షించుగాక! మరియు మన అందరికి సరైన మార్గం చూపించుగాక,నిస్సందేహంగా ఆయన చాలా అధికంగా ఎక్కువగా వినేవాడు మరియు సామీప్యుడు

అల్లాహ్ తఆల కృపానుగ్రహాలుశాంతులు ఆయన సందేశహరులపై ముఖ్యంగా దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై మరియు ఆయన కుటుంబీకులపై సహచరులపై నిష్టతో ఆయనను అనుసరించే అనుచరులపై కురియుగాక.

అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్

అల్లాహ్ ఆయన పై దయ చూపుగాక

# విషయసూచిక

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నతు పై ఆచరణ విధి మరియు దానిని తిరస్కరించిన వాడు అవిశ్వాసమునకు పాల్పడినవాడు అవుతాడు. .......... 1

ముందుమాట........................................................................ 3

[నియమాలను నిర్ధారించడానికి ఆమోదయోగ్యమైన అసలు మూలాలు] .......... 6